## అభివృద్ధి చెందిన పట్టణాలకు ధీటుగా రాయచోటి

### ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి, ఫిబ్రవరి 15, ప్రభాత వార్త :**

అభివృద్ధి చెందిన పట్టణాలకు ధీటుగా రాయచోటి పట్టణ అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం రాయచోటి మున్సిపాలిటిలోని 29, 4,5 వార్డులలో రూ. 70 లక్షలతో పూర్తయిన అభివృద్ధి పనుల ప్రారంభంలోనూ 4వ వార్డులో రూ. 40 లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు జరిగిన భూమి పూజలలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్ స్థానిక కౌన్సిలర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ కేవలం పది మాసాలలోనే గడప గడపకు మన ప్రభుత్వం, మున్సిపల్ జనరల్ నిధులు 15వ ఆర్థిక సంఘ నిధులతోనే పట్టణంలో రూ. 20 కోట్ల అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామన్నారు. ఇంకా ఇతర నిధులోనూ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. సుందరమైన రహదారుల నిర్మాణంతో పట్టణానికి మరింత శోభ వచ్చిందన్నారు. 29వ వార్డులో శుక్రుమియా వీధిలో రూ. 15 లక్షలతో పూర్తి అయిన ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్, సిసి రోడ్డు, ఆర్‌సిసి కల్వర్టు నిర్మాణాల పూర్తి అయిన పనులను కౌన్సిలర్ సాదక్‌అలితో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, రియాజుర్ రెహమాన్, పట్టణ జెసిఎస్ కన్వీనర్ నిస్సార్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జానం రవీంద్ర యాదవ్, బిసి సెల్ విజయభాస్కర్, మూసా, యువజన విభాగం అధ్యక్షుడు ఇంతియాజ్, న్యాయమతుల్లా, కోఆప్షన్ హజరత్ ఖాదర్ వలి, పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 16 ఫిబ్రవరి 2024


## జాతీయ రహదారిని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**రాజుపాళెం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**



రాజుపాళెం మండల పరిధిలోని కొర్ర పాడు, వెలవలి, రాజుపాళెం, టంగుటూరు, అరకటవేముల, దద్ద నాల, వెల్లాల మీదుగా వెళ్లే ఎన్‌హెచ్-440 రోడ్డును జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఈ రెవెన్యూ గ్రామాల గుండా వెల్లు జాతీయ రహదారి 440 భూసేకరణ భూములు, గ్రామాలను పరిశీలించారు. వేంపల్లి చాగలమర్రి జాతీయ రహదారి గ్రామాలకు వెలుపల, గ్రామాల గుండా వెలుతున్న వాటికి సంబంధించిన భూసేకరణ వివరాలను, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విజయశ్రీ, డిప్యూటి తహసీల్దార్ సాయినాథ్‌రెడ్డి, సర్వేయర్లు, వీఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆశీస్సులు మాకు కావాలి...

### ప్రొద్దుటూరు సభలో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి





**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, ఎంపీగా తనకు, ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికి మీ ఆశీస్సులు అందించి తిరిగి అఖండ మెజార్టీతో గెలిపించాలని కడప ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం ప్రొద్దుటూరులో వైసీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని సమరశంఖం పూరించి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రెండు పర్యాయాలు రామేశ్వరంలోని ముక్తి రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ఎన్నికల ప్రచారం ప్రారంభించామని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కూడ మూడవసారి ఇక్కడి నుండి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నామని తెలిపారు. గడిచిన ఐదు సంతవ్సరాల జగనన్నా పాలనలోని సంక్షేమ ఫలాలను ఎమ్మెల్యే రాచమల్లు నేతృత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు కూలంకశంగా వివరించాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల వాగ్దానాల్లో ప్రతి ఒక్కటి అమలు చేశామన్నారు. రెండు సంవత్సరాలు కరోనా కష్టకాలంలో కూడ సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికలలో వైసీపీ అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికలలో బాబు అధికారంలోకి వస్తే జాబు, రైతు రుణాలు, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తారని మోసం చేసిన వైనాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలలో చంద్రబాబు విశ్వసనీయత కోల్పోయాడని అందుకే అన్ని రాజకీయ పార్టీలనుకూడ కట్టుకొని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై పోటీకి సిద్ధపడుతున్నారని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మనమంతా తోడుగా నిలిచి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని, కడప ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని గతంలో కంటే అధిక మెజార్టీతో గెలిపించాలని అందుకు మీ ఆశీస్సులు కావాలని కోరారు. అనంతరం శంఖారావం పూరించి ప్రొద్దుటూరు వైసీపీ అబ్యర్థిగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో కడప జిల్లా వైసీపీ అధ్యక్షులు సురేష్‌బాబు, ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగేశారెడ్డి, వైసీపీ నాయకులు మల్లెల రాజారాంరెడ్డి, కౌన్సిలర్లు, వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకు

# సదుపాయాలు, సిబ్బంది సంసిద్ధం

**ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ విజయ్‌రామరాజు**

**కడప ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**



రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి.. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ స్టేషన్ల సదుపాయాలు, పోలింగ్ సిబ్బందిని సంసిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ వి. విజ య్ రామరాజు పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డ్ మీటింగ్ హాలులో ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై.. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో.. జిల్లా కలెక్టర్ తోపాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఆ మేరకు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఎన్ని పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలతో పాటు.. ఎన్నికల విధుల నిర్వహణకు ఎలాంటి కొరత లేకుండా సిబ్బందిని సంసిద్ధం చేయడం జరిగిందన్నారు. జనవరి 22న ఫైనల్ ఎలక్టోరల్ రోల్ పబ్లిష్ చేయడం జరిగిందని, ఓటర్ల జాబితాలో సవరణలు మార్పులు చేర్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పారదర్శకంగా పరిశీలన నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఎన్నికల ప్రక్రియకు అవసరమైన మేరకు అధికారుల నియామకాలు దాదాపుగా పూర్తి అయ్యాయన్నారు. ఇప్పటి వరకు అన్ని రకాల ఫారాలకు సంబంధించి తమ దృష్టికి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం సవరించడం జరిగిందన్నారు. ఇంకనూ ఏవైనా అభ్యంత రాలు ఉంటే.. తగిన ఆధారాలను జతపరుస్తూ సంబంధిత ఫారాలను సబ్మిట్ చేయ వచ్చని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేసారు. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాపై ఇంకా ఏమైనా సందేహాలు వుంటే ఆయా నియోజక వర్గాల ఈఆర్వోల దృష్టికి తీసుకెళ్తే వాటిని 48 గంటల లోపే క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార యోగ్య మైనవైతే పరిష్కరించేలా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. రాజకీయ పార్టీల తరపున పనిచేసే ఐటి పర్సన్స్‌కు కూడా త్వరలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కాగా.. అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలో భాగమైన సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలు.. వైఎస్ఆర్ జిల్లాలో ఉన్నందున ఆ మండలాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన చేపడుతున్నామని, ఆ పోలింగ్ స్టేషన్లకు సరిపడా సిబ్బందిని కూడా కేటాయించమన్నారు. అయితే.. ర్యాండమైజేషన్ ద్వారా అన్నమయ్య జిల్లాలో ఎక్కడైనా వారికి విధులు కేటాయించవచ్చని కలెక్టర్ వివరించారు. ఈ కార్య క్రమంలో హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ధనుంజయ, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ ప్రమీల, రాజకీయ పార్టీ ప్రతినిధులు లక్ష్మణరావు (బిజెపి), మనోహార్ (సిపిఎం), పాల్ సుధాకర్ (కాంగ్రెస్), శ్రీనివాసులు (ఆమ్ ఆద్మీ పార్టీ), హరిప్రసాద్ (టిడిపి), మల్లికార్జున (వైసీపీ) తదితరులు పాల్గొన్నారు.

## నమ్మితేనే ఓటు వేయండంటున్న దమ్మున్న నేత జగన్

### జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

**రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**



వైసిపి పాలన బాగుంటేనే ఓటు వేయాలని ప్రజలను అడుగుతున్న దమ్మున్న నేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని రాజంపేట వైసిపి అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆకపాటి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయిదేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను 80శాతం అమలు చేసిన ప్రజా నాయకుడు జగన్ అని కొనియాడారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్, భగవద్గీతలా భావించి అన్నింటిని అమలు చేశారని చెప్పారు. అభివృద్ధి లేదని చెబుతున్న ప్రతిపక్ష నాయకులకు రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పాలన కనిపించకపోవడం దారుణ మన్నారు. ఏగ్రామానికి వెళ్లినా కొత్తగా నిర్మించిన సచివాలయాలు, నాడు-నేడు ద్వారా ఆధునీకరించిన పాఠశాలలు, రైతు భరోసా కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో విలేజ్ క్లీనిక్‌లు, ప్రతి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు చూస్తున్న ప్రతిపక్ష నాయకులు కళ్లుండి చూడలేరని నాయకులుగా ఉన్నారన్నారు. ఐక్యరాజ్య సమితి కూడా ఆంధ్రలో జరిగిన సంక్షేమ పరిపాలనను చూసి కితాబు ఇచ్చిందన్నారు. సాక్షాత్తు ప్రధాని మోడి కూడా సచివాలయ వ్యవస్థను మెచ్చుకున్నారనీ, కరోనా సమయంలో ప్రజలకు అందించిన సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌ను కొనియాడారని చెప్పారు. సంక్షేమ పాలనను చూసి పలువురు ఆంధ్రను ఆదర్శంగా తీసుకుంటున్నారని చెప్పారు. అయిదేళ్లలో మంచి పాలన అందించామనీ, ఇది నమ్మితేనే ప్రజలకు ఓటేయాలని కోరుతున్నారంటే ఎంత నమ్మకముంటే ఆ విధంగా కోరుతారన్నారు. చేసిన పనులే చెబుతున్నామనీ, చేయనివి చెప్పమనీ, ఈనెల 18న అనంతపురం జిల్లాలో నిర్వహించే నేనుసిద్ధం కార్యక్రమాన్ని విజయంతం చేసేం దుకు వైసిపి శ్రేణులు తరలి రావాలన్నారు. రాజంపేట నుండి నేడు 29 వార్డుల్లో నేడు ప్రచారానికి శ్రీకారం మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పోలి మురళీరెడ్డి, వైసిసి రాష్ట్ర బిసిసెల్ కార్యదర్శి నల్లబోతుల ఈశ్వరయ్య రాజంపేట పట్టణ జెసిఎస్ కన్వీనర్ వడ్డెర రమణ, మైనార్టీ నాయకులు షామీర్‌బాష, ముజఫర్ అహమ్మద్ పాల్గొన్నారు.

### సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో

# నోడల్ అధికారుల పాత్ర కీలకం

### ఫిబ్రవరి 25 తర్వాత ఎప్పుడైనా నోటిఫికేషన్

### - జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



**రాయచోటి, ఫిబ్రవరి 15, ప్రభాత వార్త :**

2024 సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో నోడల్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అన్నారు. గురువారం రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు, ఎన్నికల సమయంలో చేపట్టాల్సిన వివిధ కార్యకలాపాలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. త్వరలో వచ్చే సాధారణ ఎన్నికలను ఎలాంటి అవాంతరాలు లేకుండా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి ఆయా అంశాలలో నోడల్ అధికారులకు విధులను కేటాయించడం జరిగిందని, బాధ్యతాయుతంగా విధులను నిర్వహించి ఎన్నికలను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల సంఘం జారీ చేసే సూచనలకు అనుగుణంగా 2024 శాసనసభ, పార్లమెంట్ సార్వత్రిక ఎన్నిలు పూర్తయ్యే వరకు ఎప్పటికప్పుడు జిల్లా ఎన్నికల అధికారి ద్వారా కేటాయించబడిన విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించాలన్నారు. అధికారులం దరూ ఎన్నికల సమయంలో సందర్భానుసారం నిర్వర్తించాల్సిన విధులు, చేపట్టాల్సిన పనులు, ప్రక్రియలకు సంబంధించి ఎన్నికల సంఘం ద్వారా జారీ చేయబడిన మ్యానువల్, హ్యాండ్‌బుక్‌లు, సర్క్యులర్‌లను క్షుణ్ణంగా చదివి అవగాహన కలిగించుకోవాలన్నారు. ఎన్నికల నియమాలు, విధానాలతో ఇప్పటి నుంచే తమను తాము సన్నద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించిన బుక్‌లెట్‌లను, ఈసిఐ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఎటువంటి ఇబ్బంది లేకుండా నిష్పక్షపాతంగా చేయడానికి నియోజకవర్గ ఈఆర్‌ఓలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని కోరారు. నియమించబడిన నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన సబ్జెక్టుకు సంబంధించిన ఫైళ్లను ఎప్పటికప్పుడు సమర్పించాలని తెలియజేశారు. నోడల్ అధికారులందరినీ జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షిస్తారని, ఎన్నికల సంబంధిత కార్యకలాపాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత షెడ్యూల్ ప్రకారం ప్రణాళిక బద్ధంగా పని చేసే ఎన్నికలను విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్, డిఆర్‌ఓ సత్యనారాయణ రావు, నియోజకవర్గ ఈఆర్‌ఓలు, వివిద శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధే తమ లక్ష్యం

### మున్సిపల్ సమావేశంలో వార్డుల సమస్యలు పరిష్కరించాలని కౌన్సిలర్ల వినతి

### అన్ని వార్డులలో సీసీ రోడ్లు, కాలువలు ఏర్పాటు చేస్తాం

### మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి






**బద్వేలు రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులలో సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం బద్వేలు మున్సిపల్ పురపాలక సంఘం సాధారణ సమావేశాన్ని మున్సిపల్ కమిషనర్ క్రిష్ణ ఆధ్వర్యంలోనిర్వహించారు. ముందుగా పలువురు కౌన్సిలర్లు అజెండాను చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మున్సి పల్ చైర్మన్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సుమా రు రూ.50కోట్ల ప్రత్యేక నిధులతో మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేశామన్నారు. మరి కొన్ని వార్డులలో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, పార్కులు త్వరలోనే పూర్తి చేసి మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. మరికొద్ది రోజులలోనే మున్సిపాలిటీ ద్వారా పెట్రోలు బంక్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కొన్ని వార్డులలో సమస్యలను గుర్తించి స్పెషల్ డ్రైవ్ ద్వారా సమస్యలు పరిష్కారం చేస్తున్నామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి మాట్లాడుతూ మున్సిపాలిటీలో సీసీ రోడ్లు వేసిన కాంట్రాక్టర్లకు ఇవ్వవలసిన బిల్లులలో 14 శాతం నిలిపివేశారని ఇప్పటికే సీసీ రోడ్లు వేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇలాంటి సమయంలో వారికి రావలసిన 14 శాతం బిల్లులు నిలిపివేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం 32వ వార్డు కౌన్సిలర్ చెన్నయ్య మాట్లాడుతూ తమ వార్డులో పైపులైన్, డ్రైనేజీ సమస్య ఉందని, ఒకరోజు జేసీబీ ఏర్పాటు చేయాలని కోరారు. 33వ వార్డు కౌన్సిలర్ మిత్తికాయల సునీత మాట్లాడుతూ ప్రతి కౌన్సిల్ సమావేశంలో తమ సమస్యలను తెలియజేసినా పరిష్కరించడంలో పూర్తి స్థాయిలో సహకరించకపోవడం సరికాదన్నారు. చిన్నపాటి వర్షం పడినా వీధులలో నడవలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. సీసీరోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. 24వ వార్డు కౌన్సిలర్ రవితేజ మాట్లాడుతూ స్పెషల్ గ్రాంటు కింద తమ వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్య, కల్వర్టు పనులు త్వరిత గతిన చేపట్టాలని పాత మున్సిపల్ కార్యాలయం, సచివాలయం, డ్వాక్రా కార్యాలయం ఉన్న ఆ ఏరియాలో పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 2వ వార్డు కౌన్సిలర్ బోవిళ్ల వరలక్ష్మి మాట్లాడుతూ తమ వార్డులో మురికి కాలువలు కూడా పరిశుభ్రం చేయించలేదని, సచివాలయంలో ఒకరు మాత్రమే పనిచేస్తున్నారని ప్రజా సమస్యలపై సచివాలయం వెలితే అక్కడ సిబ్బంది కొరతతో ఏ పనులు చేయలేకపోతున్నారన్నారు. లక్ష్మిపాళెంలో బోరు టెండర్ అయినా ఇంతవరకు బోరు వేయలేదని తెలిపారు. 7వ వార్డు కౌన్సిలర్ గానుగ పెంట సమత మాట్లాడుతూ తమ వార్డులో స్కూల్ పక్కనే వాటర్ ట్యాంక్ శిథిలావస్థలో ఉన్నదని, ట్యాంక్‌పక్కనే పాఠశాల ఉన్న (మిగతా 2వ పేజీలో)

### ప్రభుత్వ ఆశయ సాధనలో

# వాలంటీర్ల సేవలు అమోఘం

### రాష్ట్ర శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి, ఫిబ్రవరి 15, ప్రభాత వార్త :**



గ్రామ స్వరాజ్య స్థాపనలో రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల సాధనకు కృషి చేస్తున్న వాలంటీర్ల సేవలు అమోఘమని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, రాష్ట్ర శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు తెలిపారు. గురువారం రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ప్రభుత్వం వరుసగా 4వ ఏడాది చేపట్టిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంపై గుంటూరు జిల్లా ఫిరంగిపురం నుంచి ఉత్తమ గ్రామ వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్రా, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ప్రధానం చేసే కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్ శ్రీకాంత్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేడు పురస్కారాలు అందుకున్న వాలంటీర్లు అందరికీ అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వరుసగా 4వ ఏడాది ప్రభుత్వం నిర్వహిస్తున్న వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఒక ఆత్మీయతతో ఒక అక్క చెల్లెమ్మ, అన్నా, తమ్ముళ్లు, కుటుంబ సభ్యులుగా ప్రజలతో, మాతో వాలంటీర్లు మమేకం అయ్యారు. ముఖ్యమంత్రి చెప్పినట్లు ప్రభుత్వం ద్వారా పేదవారికి చేసే మంచి కార్యక్రమాలను బాధ్యతగా చేయాలన్నారు. పురస్కారం పొందడంతో వారి బాధ్యత మరింత పెరిగిందని గుర్తు చేశారు. పురస్కారం పొందిన వారి కంటే రాని వారు ఎంత మాత్రం తక్కువ కాదన్నారు. అర్హులందరికీ లబ్ది అందేలా ఒక బిడ్డగా ఉంటూ జగనన్న ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా సేవాభావం, అంకిత భావంతో, లంచాలు, వివక్షతకు తావు లేకుండా తమ పరిధిలోని కుటుంబాలకు చేదోడు వాదోడుగా మంచి సంధానకర్తలుగా నిలవాలన్నారు. అనంతరం ఉత్తమ సేవ అందించిన గ్రామ వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్రా అవార్డు నగదు పురస్కారాలను, రూ. 12 కోట్ల 88 లక్షల 20వేల రూపాయల మెగా చెక్కును ముఖ్య అతిథులుగా ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిఎస్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారి లక్ష్మిపతి, జడ్పి డిప్యూటి సిఇఓ రమణారెడ్డి, గ్రామ వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ పేద ప్రజలకు ఓ వరం

### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి మంజూరు చేస్తున్న రిలిఫ్ ఫండ్ పేద ప్రజలకు ఓ వరంలాంటిదని వైకాపా నియోజక వర్గ ఇన్‌చార్జ్ నిస్సార్ అహ్మద్ తెలిపారు. గురు వారం సొసైటికాలనీ లోని వైకాపా కార్యాలయంలో 8మందికి రూ.23, 28లక్షలు సిఎం రిలిఫ్‌ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు వైద్య చికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి కోటా కింద నిధులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంతో కూడా ప్రజలం దరికి మెరుగైన వైద్యం అందిస్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఖనిజసంపద ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ తట్టి శ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు భానుప్రకాష్, ఆర్‌వి.శివారెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు, ఎస్‌వి.రమణ, ఖాజా, నాయకులు రఫి, నరేంద్ర, వినూతాభాయి, నాగరాజరెడ్డి, సలీం పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

### డివైఈఓ శ్రీరామ పురుషోత్తం

మదనపల్లె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :



విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని మదన పల్లె డివైఈఓ శ్రీరామ పురుషోత్తం తెలిపారు. గురువారం మాయబజార్‌లోని వివేకానంద మున్సిపల్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థులతో మాట్లాడి పలు అంశాలకు సంబంధించి ప్రశ్నలను అడిగి తెలుసుకొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్లభాష యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులను ఆదిశగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభను కన పరచి ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక శిక్షణ కల్పించామన్నారు. అనంతరం పాఠశాలలో అమలు అవుతున్న జగనన్న గోరుముద్ద, రాగిజావ కార్యక్రమాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించి వారిలో పోషక విలువలను పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పురం వెంకటరమణ, గాలి రవీంద్ర, ఖాదర్‌బాషా విద్యార్థులు పాల్గొన్నారు.

## బిటి కళాశాల టీచింగ్, నాన్‌టీచింగ్‌పై విచారణ

మదనపల్లె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :



బిటి కళాశాల నందు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిపై గురువారం కళాశాలలోని కమిటీ సభ్యులు విచారణ చేపట్టారు. కళాశాలలో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించారని బహుజన యువసేన బివైఎస్ ఫిర్యాదు మేరకు కళాశాలలో ప్రిన్సిపాల్ ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదు అంశాలు, సర్టిఫికెట్లు, ఆర్డర్ కాఫీలను పరిశీలించారు. ఫిర్యాదు దారులైన బివైఎస్ అధ్యక్షులు పునిత్, ఆర్‌ఎస్‌ఎఫ్ నాయకులు ఉత్తన్నల ఆధ్వర్యంలో విచారణ చేపట్టడం జరిగింది. విచారణలో అవకతవకలు జరిగాయని ప్రభుత్వంకు విరుద్ధంగా నియమాకాలు జరిగాయిని ప్రిన్సిపాల్, కమిటీ సభ్యులు నివేధిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపడం జరుగుతందని ప్రిన్సిపాల్ తెలిపినట్లు ఫిర్యాదు దారులు విలేకర్లకు వెల్లడించారు.

## 60వ రోజు కొనసాగిన జనసేన ప్రచారం

మదనపల్లె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :



నియోజకవర్గంలో గత 60 రోజులుగా జనసేన నాయకులు నిర్వహిస్తున్న ప్రచారం గురువారం పట్టణంలోని నిమ్మనపల్లె సర్కిల్, ఏడిఎస్ ప్రాంతాల్లో జరిగింది. నియోజక వర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు దారం అనిత ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వైకాపా ప్రభుత్వ విధానం వల్ల విసిగు చెందారని వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి గెలిపొందడం ఖాయమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ప్రజలు మార్పు కోరుకొంటున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో వీర మహిళలు రూపా, ప్రభా వతి, పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్, శంకర్‌బాబు, కోటకొండ చంద్రశేఖర్, ఆకుల శంకర్, అశ్వర్థరాయల్, వరుణ్‌కుమార్, సోము, సుప్రిం, హర్ష, గంగాధర్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

మదనపల్లె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్పోరేట్, మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నేడు చేపట్టే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు సురేష కుమార్, నాగరాజులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి బెంగుళూరు రోడ్డు, బిఎస్ఎన్ఎల్ కార్యాలయం, పోస్టాఫీసు వరకు వెళ్లి ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరు గుతుందన్నారు. కార్మికులుపాల్గొని సమ్మెను జయప్రదం చేయాలన్నారు.

## సర్వభూపాల వాహనంపై శ్రీనివాసుడి ఊరేగింపు



తంబళ్లపల్లె, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీవెంకటేశ్వర స్వామి సర్వభూపాల వాహనంపై మాఢవీధుల్లో ఊరేగాడు. ఉదయం స్వామి వారికి టీటీడీ ప్రధాన అర్చకులు కృష్ణప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకులు రమేష్‌బాబులు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలు ఆగమ శాస్త్ర అనుసరించి మంత్రోచ్చారణలు, గోవింద నామ స్మరణ మధ్య మంగళ వాయిద్యాలతో స్వామి వారి శ్రీదేవి, భూదేవి సమేతంగా సర్వభూపాల వాహనంపై శ్రీనివాసులు ఊరేగాడు. ఈ కార్యక్రమాలను టీటీడీ ఏఈఓ గోపీనాథ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ దుష్యంత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. రాత్రికి వెంకటరమణ స్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించడానికి పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

## తహశీల్దార్ శ్రీనివాసులును కలిసిన మండల నాయకులు

రామసముద్రం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :



మండల తహశీల్దార్‌గా శ్రీనివాసులు నూతనంగా బాధ్యతలు చేపట్ట డంతో మండల వైసిపి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మండల వైసిపి నాయకులు తహశీల్దార్‌ను కలసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా వారు ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు, ఇతర రెవెన్యూ సమస్యలపై దృష్టి సారిస్తానని తెలిపారు. తహశీల్దార్‌ను కలిసిన వారిలో వాల్మీకి మండల అధ్యక్షులు దొడ్డిపల్లె ఆనంద్, సిహెచ్ ప్రకాస్, మాలమహానాడు అధ్యక్షులు అంబరీష్, సర్పంచ్ ఆదినారాయణ, సుబ్బన్న పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

### పట్టణంలో బంజారాలతో భారీ ర్యాలీ

మదనపల్లె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 285జయంతి వేడుకలు గురువారం ఆ సంఘం నేతలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే బంజారాలతో కలసి స్థానిక ఈశ్వరమ్మకాలనీలో ద్విచక్ర వాహన ర్యాలీ నక్కలదిన్నె తాండా వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అన్నదానం, రక్తదానం, ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా సేవాలాల్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఐకమత్యంతో హక్కులు, అధికారం సాధించుకుందామంటూ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బంజారా సంఘం నేతలు హరిక్రిష్ణనాయక్, కౌన్సిలర్ ఈశ్వర్‌నాయక్, అమరేంద్ర నాయక్, కుమార్ నాయక్, శేఖర్‌నాయక్, శ్రీనివాసులునాయక్, నాగేశ్వర్‌నాయక్, వేణ గోపాల్ నాయక్, గంగేనాయక్, శివనాయక్, ప్రభాకర్‌నాయక్ పాల్గొన్నారు.

## చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



కలికిరి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

ఏపీ సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు పాత పెన్షన్ పున రుద్దరణ చేయాలని చలో విజయవాడ ఫిబ్ర వరి 18 పోస్టర్లను గురు వారం సాయంత్రం పీలే రు జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల మెయిన్ నందు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పచ్చార్ల సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీసీపీఎస్‌ఈఏ బహిరంగంగా సీపీఎస్ రద్దు చేసి ఎలాంటి కమిటీ లేకుండా పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. 18వ తేదీ ఆదివారం అన్ని శాఖల్లో ఉన్న సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగులు సంఘటితంగా ఐకమత్యంగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జయపాల్, జిల్లా కార్య దర్శి, ఎం.ఈశ్వరయ్య, జయప్రకాష్, కిశోర్‌కుమార్, పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత - ఒకరు అరెస్ట్



కలికిరి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని నగిరిపల్లి క్రాస్ వద్ద నిబంధ నలకు విరుద్ధంగా అక్రమం గా మద్యం విక్రయిస్తున్న సి.సతీష్‌రెడ్డి(35)ని అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.3300 విలువ 21 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు కలికిరి పీఎస్ సీఐ ఆర్.మోహన్ తెలిపారు. ఆయన వివరాల మేరకు నగిరిపల్లె క్రాస్ వద్ద అక్రమంగా మద్యం బాటిళ్లను ఇంట్లో ఉంచుకొని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో దాడులు నిర్వహించి మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం వాల్మీకిపురం కోర్టుకు పంపినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైవర్లకు ముందుచూపు దూరదష్టి ఉండాలి

### ఎంప్లాయిస్ యూనియన్ ముద్దు బిడ్డ ఎస్.ఎం.వల్లి



పీలేరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్తః

రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా ప్రమాదరహిత డ్రైవరుగా ఎస్ఎం వల్లికి జిల్లా ఎస్పీ, ఆర్ చేతులు మీదుగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎం వల్లి మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా ఆర్టీసీ నందు డ్రైవరుగా పనిచేస్తున్నాను. ఫిక్సెడ్‌గా పీలేరు- చిత్తూరు మార్గంలో నడుపుతున్నారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు జాగ్రత్తగా తీసుకెళుతున్నాను. అలాగే డ్రైవింగ్ చేయునప్పుడు ఎలాంటి టెన్షన్లుకు లోనుకాకుండా , ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలని కోరారు. అలా డ్రైవింగ్ చేయడం ద్వారానే నేను ప్రమాదరహిత డ్రైవరుగా పురస్కారం అందుకున్నానన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై సీఐ ఉక్కుపాదం

కలికిరి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

కలికిరి మండలంలోని 14 పంచాయతీలలో ఇటీవల కలికిరి పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆర్.మోహన్ జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల మేరకు ప్రతి రోజూ పంచాయతీల్లో పర్యటిస్తూ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇటీవల ఇటీవల మర్రికుంటపల్లె పంచాయతీ, గజ్జలవాండ్లపల్లెలోని పేకాట స్థావరాలపై తన సిబ్బందితో దాడులు చేసి నిందితులను అరెస్టు చేసి కేసులు నమోదు చేయడం జరిగింది. అలాగే గ్రామాల్లో పర్యటిస్తూ అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఎక్కడైనా కోడిపందేలు, జూదం, కొత్తవ్యక్తుల సంచారం జరిగితే పోలీసులకు తెలపాలని సూచించారు. అలాగే గ్రామాల్లో ఏ చిన్న సమస్యలు తలెత్తినా నేరుగా తనను సంప్రదించాలని సీఐ ప్రజలకు భరోసా ఇచ్చారు. వాహనదారులకు సైతం రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తూ నిబంధనలు అతిక్రించిన వారికి జరిమానా విధిస్తున్నారు. మండల కేంద్రంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా తమ సిబ్బంది పర్యవేక్షిస్తూ ప్రమాదాల నివారణ కట్టడి చేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని సీఐ కోరారు.

## హరి కుటుంబానికి ప్రతి నెల నిత్యావసర సరుకులు అందిస్తాం

### జిల్లా కార్యదర్శి కలప రవి

పీలేరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్తః



మండలంలోని చెరువు ముందరపల్లెలో సంక్రాంతి పండుగ సందర్భంగా జనసేన పీలేరు మండల నాయకులు హరి కిడ్నీ దయాలసిస్ జరుగుతున్నందున వారి కుటుంబానికి ప్రతి నెల నిత్య అవసర సరుకులు అందిస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా 50 కేజీల బియ్యం మరియు నెలకి సరపడా నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కలప రవి, మండల అధ్యక్షులు వల్లెపు మోహన్‌కష్ణ ఉప అధ్యక్షులు గురుమోహన్, గజేంద్ర, నవీన్, జనసేన నాయకులు హరీష్, తదితరులు పాల్గొన్నారు. ప్రమాదవశాత్తు తన ఎడమచేతిని కోల్పోయిన కుమార్‌కు అండగా ఉంటామని ప్రభుత్వం నుంచి పింఛన్ వచ్చేలా కషిచేస్తామని తెలియజేయడం జరిగింది. గ్రామంలో అన్యాక్రాంతమైన అసైన్డు భూములని జనసేన, తెదేపా ఉమ్మడిప్రభుత్వం రాగానే హక్కుదారులకు పట్టాలుఅందించేలా కషిచేస్తామన్నారు.

## ఎన్నికల్లో పోటీచేసే నైతిక హక్కు కోల్పోయిన జగన్

### పీలేరు జనసేన పార్టీ ఇన్‌చార్జి బెజవాడ దినేష్

పీలేరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్తః



నియోజకవర్గంలోని కేవి.పల్లె మండలంలో మద్యపాన నిషేధం పై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బెజవాడ దినేష్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి 2019 ఎన్నికల సమయంలో అనేక బూటకపు హామీలు ఇచ్చారు. వాటిలో ఒకటి, రెండు మినహాయించి ఇంకా ఏమీ ఆచరణలో ఉంచలేదు, అప్పుడు ఇచ్చిన హామీలలో ముఖ్యమైనది సంపూర్ణ మద్యపాన నిషేదం చేసే ఓటు అడుగుతా లేదంటే ఓటు అడుగను అని మాట ఇచ్చిన జగన్‌రెడ్డి కనీసం ఇప్పుడైనా మాట మీద నిలబడాలని హెచ్చరిస్తున్నారు. ఆంధ్ర రాష్ట్ర మహిళలని మోసం చేసే ఎలా బాగుంటావో నేను చూస్తా జగన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 2024లో ఎన్నికల పోటీ నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాలని డిమాండు చేస్తున్నారు. ఓటు అడగడానికి వైసీపీ నాయకులు ఇళ్ల వద్దకి వస్తే ప్రతి మహిళా నిలదీయాలని పిలుపునిచ్చారు. మద్యపాన నిషేదం ఇస్తానని ఇప్పుడు సొంత బ్రాండ్లు అమ్ముకుంటూ మద్యంపైన డబ్బు సంపాదించుకుంటున్న జగన్‌రెడ్డి ఎన్నికల పోటీ చేసే హక్కు కోల్పోయారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కేవి.పల్లె మండల అధ్యక్షులు మహేష్, రెడ్డెప్ప,అస్లాం, ప్రభాకర్, పవన్, గౌస్‌బాషా కిశోర్, చిరంజీవి, అశోక్, గురుమూర్తి, రమణ, సాయికుమార్, నవీన్, విశ్వనాధ, బావాజీ, కేవి.పల్లె మండల యూత్ పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి పరీక్షల నిర్వహణ, మూల్యాంకన రెమ్యూనరేషన్ చెల్లింపులో నిర్లక్ష్యం తగదు

రాయచోటి, ఫిబ్రవరి 15, ప్రభాత వార్త :




2023 మార్చి నెలలో జరిగిన 10వ తరగతి పరీక్షలలో ఛీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లుగా పని చేసిన వారికి చెల్లించాల్సి న రెమ్యూనరేషన్, కంటి న్యూజెన్సీ, అదే విధంగా ఏప్రిల్ నెలలో 10వ తరగతి పరీక్షల మూల్యాంకన విధుల్లో పాల్గొన్న ఛీఫ్ ఎగ్జామినర్లు, అసిస్టెంట్ ఎగ్జామినర్లు, స్పెషల్ అసిస్టెంట్లకు చెల్లించాల్సి న రెమ్యూనరేషన్ డిఏలు చెల్లింపులో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, షేక్. జాబీర్ తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఈరోజు అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి యు. శివప్రకాశ్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం 10వ తరగతి పరీక్షలు, పరీక్ష పేపర్ల దిద్దుబాటులో పాల్గొన్న ఉపాధ్యాయులకు చెల్లించాల్సి న రెమ్యూనరేషన్, డిఏలు ఇంత వరకు చెల్లించకపోవడం చాలా అన్యాయమని ఇదే విషయంపై అనేకసార్లు జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్‌ని కూడా కలిసి విన్నవించినప్పటికీ సమస్య పరిష్కారం చేయకపోవడంతో ఉపాధ్యాయుల్లో ఆందోళన, నిరాశ నిస్పృహలు అలుముకొన్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. ఓవైపు ప్రభుత్వం చెల్లించాల్సి న పిఆర్‌సి బకాయిలు, డిఏ బకాయిలు, పిఎఫ్, ఎపిజిఎల్ఐ, లోన్లు, ఫైనల్ పేమెంట్లు, సరెండర్ ఇవ్వ మంజూరు చేసి నిధులు చెల్లించకపోవడంతో మనస్థాపంతో ఉన్న ఉపాధ్యాయులకు కనీసం వారు పని చేసిన కాలానికి చెల్లించాల్సి న రెమ్యూనరేష న్ చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పట్ల అసంతృప్తితో ఉన్నట్లు తెలిపారు. ఇకనైనా వెంటనే బకాయిలను చెల్లించాలని లేనిపక్షంలో మార్చి నెలలో జరగబోయే పరీక్షల విధులను బహిష్కరించాల్సి న వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు శ్రీధర్‌రెడ్డి, దావూద్, రాయచోటి మండల ప్రధాన కార్యదర్శి రాజా రమేష్, వీరబల్లి మండల అధ్యక్షులు నాగార్జున, చిన్నమండెం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సుండుపల్లి మండల ప్రధాన కార్యదర్శి శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూముల రోడ్ల మట్టి మరమ్ నిర్మాణంలో అవినీతి

### – భాజపానేత వంగల శశిభూషణ్

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రైతులు పండించే పంట పొలాలకు గ్రావెల్ రోడ్లు (మట్టి మరమ్) నిర్మాణంలో అవినీతి చోటు చేసుకుందని అధికార వైకాపా నాయకులు, కార్యకర్తలు దండుకుంటున్నారని భాజపా జిల్లా అధ్యక్షులు శశిభూషణ్‌రెడ్డి ఆరోపించారు. ఈ విషయమై గురువారం కడప కలెక్టర్ విజయరామరాజును కలిసి వినతిపత్రాన్ని అందించి విచారణ జరిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కడప జిల్లా పులివెందుల నియోజకవర్గ వ్యవసాయ భూములకు అనుసంధానం చేస్తూ గ్రావెల్ రోడ్ల నిర్మాణం కోసం ఎంజీఎన్‌ఆర్ఈ జీఎస్ నిధులు రూ.26కోట్లతో 349 పనులు మంజూరు చేశారన్నారు. ఈ రోడ్ల నిర్మాణం పనులలో కూలీలను ఉపయోగించకుండా కేవలం టిప్పర్లు, ప్రొక్లైన్‌లను మాత్రమే ఉపయోగించారని తెలిపారు. కూలీలకు అన్యాయం చేశారన్నారు. అన్యాయంగా కూలీల పొట్ట కొట్టారని విమర్శించారు. ఎక్కడా ఇవ్వకుండా కేవలం కడప జిల్లాలోని పులివెందుల నియోజకవర్గంలో వైకాపా కార్యకర్తలకు లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు. త్వరలో ఎన్నికలు వస్తాయని హడావిడిగా బిల్లులు చెల్లిసఉన్నారన్నారు.

## అభివృద్ధి పథంలో చొక్కాండ్లపల్లె గ్రామ పంచాయితీ

రామసముద్రం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :



మండలంలోని చొక్కాండ్లపల్లె గ్రామ పంచాయితీ అభివృద్ధి పథంలో పయ నిస్తోందని కమిటి ఛైర్మెన్ గెవెన్న తెలిపారు. కనగాని గ్రామంలో ఎస్‌సి కాలనీలో 1000 మీటర్ల డ్రైనేజి, 400మీటర్లన సిసి రోడ్డు, చొక్కాండ్లపల్లె 150 మీటర్లు నిర్మాణం జరిగిందన్నారు. ఈ గ్రామం మరింత అభివృద్ధికి మంత్రి. ఎంపి, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్ళి మరింత నిధులను తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల వైసిపి పార్టీ కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి, వాలంటీర్, పవన్, రమణ, గోవింద్, తిమ్మయ్య పాల్గొన్నారు.

## 11, 12 వార్డుల్లో బాబూ స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ



జమ్మలమడుగు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

జమ్మలమడుగు మున్సి పాలిటీ పరిధిలోని 11, 12 వార్డుల్లో గురువారం బాబూ స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి మా ట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. మహిళలకోసం మంచి పథకాలు పొందుపరిచారని ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 చొప్పేన సంవత్సరానికి రూ.18వేలు తల్లికి వందనం పేరుతో ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని కావునా వచ్చే ఎన్నికల్లో తెదేపాకు ఓట్లు వేసి చంద్రబాబును సీఎం చేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన ప్రజల ను కోరారు. అనంతరం 10 కుటుంబాలు తెదేపాలో చేరడంతో భూపేష్ వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో తెదేపా నాయ కులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం సిద్ధం బహిరంగ సభకు తరలిరండి

### – వైకాపా మండల అధ్యక్షుడు చౌడేశ్వరి

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజక వర్గంలో ఈనెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే సిద్ధం బహిరంగ సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర పిలుపునిచ్చారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వైకాపా నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వాటర్‌షెడ్ ఛైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించి సీఎం బహిరంగ సభకు ప్రజలు తరలివచ్చేలా అవగాహన కల్పించి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమీక్షలో ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీలు కోటిరెడ్డి, కరీం, మల్లయ్య కొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుదాకర్‌రెడ్డి, యువనేత ఎర్రగుండ్లపల్లి శివారెడ్డి, బీసీ జిల్లా నేత రామ్మూర్తి, సింగిల్ విండో మాజీ మెంబర్ నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ కరీముల్లా, సర్పంచులు, చినరాయుడు, బాబురెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

పులివెందుల టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ః

పులివెందులలో వెలసిన శ్రీపద్మావతి సమేత కల్యాణ వేంకటరమణస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ప్రతి రోజు స్వామి, అమ్మవార్లు సాయంత్రం వేళల్లో ప్రత్యేక అలంకరణల్లో భక్తులకు దర్శనమిస్తారన్నారు. భక్తాదులు తరలివచ్చి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## సిద్ధం బహిరంగ సభకు తరలి రావాలి



వేంపల్లె, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ః

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చే సుపరిపాలన అందించేందుకు మన వైఎస్‌ఆర్‌సీపీని మరోసారి గెలిపించేందుకు సిద్ధం పేరుతో బహిరంగ సభలను శ్రీకారం చుట్టారని వైఎస్‌ఆర్‌సీపీ వేంపల్లె మండల కన్వీనరు కె. చంద్ర ఓబులరెడ్డి తెలిపారు. ఈనెల 18న అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగే సిద్ధం బహిరంగ సభకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం వేంపల్లెలోని వైఎస్‌ఆర్‌సీపీ కార్యాలయంలో జేసీఎస్ కన్వీనరు కన్వీనరు ఆర్.శ్రీనివాసులు, ఎంపీపీ ఎన్.లక్ష్మిగాయత్రి, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, వైకాపా అభిమానులతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ భారీ బహిరంగ సభకు సుమారు 30 బస్సుల్లో తరలివెళ్లేందుకు సిద్ధం కావాలన్నారు. మండల వ్యాప్తంగా వైఎస్‌ఆర్‌సీపీ కార్యకర్తలు, శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని సిద్ధం సభను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, యువజన విభాగం కన్వీనరు రవిశంకర్‌గౌడ్, వైఎస్‌ఆర్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు నిరసన

### – ఉద్యోగుల డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### – రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్



రాయచోటి, ఫిబ్రవరి 15, ప్రభాత వార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఏపి ఎన్జీవో ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, రాయచోటి ఎన్జీవో అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డిల ఆధ్వర్యంలో గురువారం రాయచోటి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు, ఐక్య కార్యచరణ సమితి (జెఎసి) పిలుపు మేరకు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జలతో రాయచోటి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల నుండి ఉద్యోగులకు రావాల్సి న డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి, 12వ వేతన సంఘం అమలు, బకాయిలు జిపిఎఫ్ ఏపి ఎల్ఐడిఎపిఆర్‌సి అరియర్స్ ఇవ్వాలి, ఓపిఎస్ అమలు, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటాం పెంచాలి, కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి, 11 పిఆర్‌సి ఏరియర్స్ ఇవ్వాలి, ఈహెచ్‌ఎస్ అన్ని నెట్‌వర్క్ ఆసుపత్రిల్లో నగదు రహిత వైద్యం అందించాలి, ఐఆర్ 30శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్‌లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవ చూపి పరిష్కరించాలని, లేదంటే ఈనెల 20న జిల్లాలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేస్తున్నట్లు ప్రకటించారు. 27వ తేదీ ఛలో విజయవాడలో ర్యాలీ, ధర్నా చేస్తామన్నారు. భోజన విరామ సమయంలో జెఏసి యుటిఎఫ్ జబ్బీర్, పెన్షర్ల అధ్యక్షులు చెంగల్‌రెడ్డి, కార్యదర్శి ఈశ్వరయ్య, ఎన్‌జిఓ నాయకులు మహ్మద్ బాష, ప్రమీలమ్మ, దేవేంద్ర, శివారెడ్డి, జయరామయ్య, మహాదేవ, శ్రీనివాసులు, వరలక్ష్మి, పార్వతి, పద్మ, రమణ, గణేష్, రామక్రిష్ణ, రాజేష్, నాగరాజు, రిటైర్డ్ ఉద్యోగుల రమణ, జయచంద్రారెడ్డి, వీరనాగిరెడ్డి, వెంకటేశు పాల్గొన్నారు.

వార్త



## సైన్స్‌జాతాను విజయవంతం చేయండి

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :




పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించే సైన్స్ జాతాను జయప్రదం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, జనవి జ్ఞానవేదిక గౌరవ సలహాదారులు చింతం రెడ్డి రామచంద్రారెడ్డిలు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సైన్స్ కళాజాతా 2024 ఫిబ్రవరి 5 నుంచి 18వ తేది వరకు శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా సైన్స్ నృత్య రూపకాలు, నాటికలు, గీతాలాపన, సైన్స్ మ్యాజిక్ ప్రదర్శన, సైన్స్ ప్రయోగాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతోందన్నారు. గత 30 సంవత్సరాలుగా మన రాష్ట్రంలో శాస్త్ర ప్రచారం చేస్తున్న సంస్థ, సైన్స్ సామాన్య ప్రజానీకానికి ఉపయోగపడాలని పెరిగిన వాస్త్ర విజ్ఞానం ప్రజలందరికీ అందుబాటులోకి రావాలని జేవివి పనిచేస్తోందన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచన పెంపొందించేందుకు పాఠశాలల చుట్టూ అనేక కార్యక్రమాలు రూప కల్ప చేసిన ఈ సంస్థ వారోత్సవాలు చెకుముకి సంబరాలు నిర్వహించడం అందరికీ తెలిసిందేనన్నారు. కావున ఈ ప్రదర్శనలను జయప్రదం చేయాలని కోరారు.

## శ్రీవారికి వెండి సామాగ్రి వితరణ

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :



పట్టణంలోని సిద్దవటం రోడ్డులోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత అభయాంజనేయస్వామి దేవాలయానికి వెండిసామాగ్రిని పలువురు భక్తులు వితరణ చేశారు. స్వామివారికి ఎస్వీఆర్ సెల్‌పాయింట్ కనమర్ల పూటి సతీమణి సువర్ణ, అరుణ , కుమారులు మస్తాన్ రాజా, సతీమణి, వసంత లక్ష్మి, కార్తీక్ సతీమణి, సతీమణి జ్యోతి, వినోద్ కుమార్, సతీమణి చరిత కుటుంబ సభ్యుల సహకారంతో స్వామివారికి శంఖుచక్రాలు,శ్రీరామ క్రిష్ణ మెడికల్ స్టోర్ యజమాని కుప్పం సుధాకర్, సతీమణి దాక్షాయణి దేవి, కుమార్తెలు కుటుంబ సుచరిత, సునీల కుటుంబ సభ్యుల సహకారంతో స్వామివారికి అభయహస్తా లు, పోకల వెంకటరమణారెడ్డి, సతీమణి సావిత్రమ్మ, కుమారులు ఇంద్రసేనారెడ్డి, వెంకట హేమంత్ రెడ్డి, కుటుంబ సభ్యుల సహకారంతో స్వామివారికి వెండి పాదాలను గురువారం సాయంత్రం ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, కమిటి సభ్యులు స్వామివారి సన్నిధిలో అందజేశారు. వారికి ఆలయ పూజారి వీరేశాచార్యులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందించారు. పట్టణంలో సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయానికి సహకరించిన దాతలందరికీ ఆలయ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ స్వామివారి కటాక్షం కలిగి వారి వ్యాపారాలు ధినదినాభివృద్ధి చెందాలని స్వామివారిని వేడుకుంటూ సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మరణించిన కుటుంబానికి చెక్కు అందజేత

**11వ బెటాలియన్ కమాండెంట్ రవికుమార్**

సిద్ధవటం,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:



మండల పరిధిలోని 11వ పోలీస్ బెటాలియన్ నందు గురువారం ఇటీవల తుఫాన్ విపత్తులో మరణించిన ఎస్ సత్య కుమార్‌కు అందవలసినటువంటి అడిషనల్ కార్పస్ ఫండ్ ఆయన సతీమణి రాజీకి 1,00,000/- చెక్కును కమాండెంట్ పి రవిశంకర్ చేతుల మీదుగా అందించడం జరిగింది చనిపోయిన కుటుంబానికి ఎల్లప్పుడూ మా యొక్క సహాయ కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ ఫౌండేషన్ స్కూళ్లను గుర్తిస్తాం

**– కేంద్ర పథం ప్రోగ్రాం అసోసియేట్ అధికారి సూరిబాబు**

సంబేపల్లె, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ ఫౌండేషన్ స్కూళ్లను గుర్తిస్తున్నట్లు కేంద్ర పథం ప్రోగ్రాం అసోసియేట్ అధికారి సూరిబాబు గురువారం తెలిపారు. గున్నికుంట్ల సెక్టార్‌లో చౌటపల్లె అంగన్‌వాడీ కేంద్రాన్ని మోడల్ ఫౌండేషన్ స్కూలుగా గుర్తించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 పాఠశాలలను గుర్తిస్తున్నట్లు తెలి పారు. ప్రాథమిక పాఠశాల పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో మోడల్ ఫౌండేషన్ స్కూళ్ల ద్వారా ప్రీ స్కూళ్లలో పిల్లలకు అదనపు వసతులను కల్పించి మోడల్ ఫౌండేషన్ స్కూలుగా ఏర్పాటు చేసేందుకు గుర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబేపల్లె మండలంలో చౌటపల్లె రాయచోటి అర్బన్ పరిధిలో మరొకటి గుర్తించినట్లు టీం సభ్యులు తెలిపారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రో గ్రాం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ భాస్కర్‌రెడ్డి, ఏఎంఓ షమీరుల్లా, చౌటపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హాజం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి అంగన్‌వాడీ వర్కర్ జయమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

**– నూతన ఎమ్మార్వో జ్ఞానేశ్వరి**

చిట్వేలి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



చిట్వేలి మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని నూతన ఎమ్మార్వోగా బాధ్యతలు చేపట్టిన జ్ఞానేశ్వరి పేర్కొన్నారు. రాజంపేట ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తున్న తాను చిట్వేలి ఎమ్మార్వోగా నియమితులైనట్లు తెలిపారు. బుధవారం మొదలు గురువారం వరకు 11 చోట్ల ఎన్నికల పోలింగ్ బూతులను పరిశీలించామన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలు లేకుండా చర్యలు తీసుకుంటామని, ఈ విషయంపై బీఎల్ఓలకు ఇప్పటికే పలు సూచనలు చేశామన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులు సచివాలయాలలో అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలన్నారు. రాజుకుంట, మాలేమార్పురం గ్రామాల్లో నిలిచిపోయిన ఇంటింటికి రేషన్ పంపిణీ వాహనాల పునరుద్దరణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మార్వో హెచ్చరించారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం

గాలివీడు, ఫిబ్రవరి 15(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో 18వ తేదీ ఆదివాచం ఉచిత మెగా షుగర్ వైద్యశిబిరంను నిర్వహిస్తున్నట్లు షుగర్ వైద్య నిపుణులు డాక్టర్ ఎం.పుల్లారెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యశిబిరంలో షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వబడునని తెలిపారు. మండల కేంద్రంలో గత 10 సంవత్సరాలుగా వైద్యసేవలు అందిస్తూ 11వ సంవత్సరానికి వెళ్తున్న సందర్భంగా ఈ క్యాంపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## రామాపురం తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు

రామాపురం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



రామాపురం మండలం తహసీల్దారుగా ఎ.శ్రీనివాసులు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన తిరుపతి జిల్లా నుంచి రాయచోటి అన్నమయ్య జిల్లా కలెక్టరు కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ గురువారం రామాపురం తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. రామాపురం తహసీల్దారు కార్యాలయంలో ఇన్‌ఛార్జి తహసీల్దారుగా నిచేస్తున్న అరవింద్ కిశోర్ మళ్లీ ఆయన స్థానంలో డిప్యూటీ తహసీల్దారుగా కొనసాగుతున్నారు.

## ఇందిరమ్మ కాలనీలో ఉచిత వైద్యశిబిరం

**200మందికి చికిత్సలు చేసిన వైద్యులు**

పీలేరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:



చిత్తూరు మార్గంలోని ఇందిరమ్మ కాలనీలో శ్రీకోదండరామస్వామి ఆలయం ఆవరణంలో తెదేపా అధ్యక్షులు దళవాయి సురేష్‌కుమార్‌రెడ్డి( కంచి సూరి) శ్రీరాములు నాయక్ ఆధ్వర్యంలో గురువారం తిరుపతికి చెందిన శ్రీరమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తరఫున యూరాలజీ జనరల్ వైద్యురాలు వేద, తేజ , ప్రీతి, లోకేశ్వరి, జ్యోతిలు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేసి యాక్సిడెంట్ ప్రాక్చర్స్, పక్షవాతం, జ్వరం,మలేరియా, డెంగీ, పోలియో, వెన్నుముక వ్యాధి మెదడులోని గడ్డలు, టీబీ, థైరాయిడ్, బీపీ, షుగర్ లాంటి వ్యాధులకు వైద్యం అందించి మందులు పంపిణీ చేశారు.న్యూరో సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, వెంటిలేటర్, వెన్నుముక ఆపరేషన్‌లు తలలో రక్తం గడ్డకట్టడం , పాయిజన్, లాంటి మేజర్ కేసులకు అన్ని విభాగములు కల్గి ఉన్న శ్రీరమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. ఈఉచిత వైద్యశిబిరం గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 200 మందికి వైద్యం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటుఅధికార ప్రతినిధి కోటపల్లె బాబురెడ్డి, నియోజకవర్గ తెలుగుయువత అధికార ప్రతినిధి స్పోర్ట్సు మల్లి, మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, వెంకటరమణారెడ్డి, స్వరూప్‌కుమార్‌రెడ్డి, హరిరెడ్డి, ముని, జయన్న, భాస్కర, శ్రీను, చంద్రయ్య, హరి, సురేంద్ర, మురళీమోహన్, సురేష్, ప్రభాకర్‌రాజు, ఎర్రశీను, ఆంజి, చిరంజీవి, రాజేష్ పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి


పులివెందుల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ః



ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయాలని పులివెందుల మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టరు ప్రసాద్ అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఇన్సూరెన్సు కంపెనీ ప్రతినిధులు, ఆర్టీసీ డ్రైవర్లు, ప్రైవేటు డ్రైవర్లు, ఇతర ద్విచక్రవాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం రామకృష్ణ, ఇన్సూరెన్సు కంపెనీ మధుసూధన్, ఇతర ప్రైవేటు ఆర్టీసీ డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

మైదుకూరు పిబ్రవరి 15, ప్రభాత వార్త:



మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని కందునూరు అబ్దుల్ బాషా కుమారుడు సోహెల్‌కు తలకు జరిగిన శస్త్రచికిత్సకు సీఎం రిలీఫ్ పండు క్రింద మంజూరైన లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని పార్టీ కార్యలయంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అందజేశారు.తనకు వైద్య ఖర్చులకోసం సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సాయాన్ని అందేల కృషి చేసిన ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా బాషా వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## అత్యంత నాసిరకంగా జగనన్న ఇళ్ల నిర్మాణాలు

**టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి**

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



2019 ఎన్నికల ముందు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రొద్దుటూరు పరిసర ప్రాంతాల్లో ఉన్న అక్క, చెల్లెమ్మలకు రెండు సెంట్లలో ఇళ్లు కట్టించి తాళాలు ఇస్తామని ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్నారని టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక చిన్నశెట్టిపల్లె రోడ్డులో ఉన్న జగనన్నా కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నా కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు అత్యంత నాసిరకంగా ఉన్నాయని, కనీస మౌళిక సదుపాయాలు కరువయ్యాయన్నారు. ప్రొద్దుటూరు పట్టణ, మండలంలో రెండేళ్ల క్రితం పేదలకు 24వేల ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన నేటికి నిర్మాణ పనులు ముందుకు సాగలేదన్నారు. కాలనీలో రోడ్లు, నీళ్లు, కరెంట్ సౌకర్యాలు లేకపోవడంతో లబ్ధిదారులు నిర్మాణాలు చేసుకునేందుకు ఎక్కువ మంది ముందుకు రావడం లేదన్నారు. కనీస మౌళిక వసతులు ప్రభుత్వం కల్పించకున్నా నిర్మాణ పనులు ఎందుకు మొదలు పెట్టారని లబ్ధిదారులను ప్రశ్నించగా ఇచ్చిన పట్టాలను పట్టాదారుల పేర్లు తారుమారవుతున్నాయని, పట్టాలు అధికారులు వెనక్కి తీసుకుంటారన్నారు. పీఎం ఆవాస్ యెజన లబ్ధిదారులకు మాత్రమే బిల్లులు పడుతున్నాయని తమ గోడు వెల్లబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు జబీవుల్లా, రాజుపాళెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధనిరెడ్డి విశ్వనాధరెడ్డి, పర్లపాడు టిడీపీ నాయకుడు చౌరెడ్డి, మేరువమూర్తి, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయండి

**టీడీపీ కౌన్సిలర్లు**

కమలాపురం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



స్థానిక నగర పంచాయతీలో గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో డ్రైనేజీ కాలువల్లోనే తాగునీటి పైపులైను నిర్మించడం శ్రేయస్కరం కాదని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని టీడీపీ 12వ కౌన్సిలర్ బాబుల్ కమిషనర్ రాముడుతో తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే 13వ వార్డు కౌన్సిలర్ మహ్మద్ రఫీ సమావేశంలో తమ కాలనీలో సమస్యలు ఎక్కడికక్కడే అస్తవ్యస్తంగా ఉన్నాయని త్వరగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అభివృద్ధి పనులంటూ కాలయాపన చేయడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. 6వ వార్డు కౌన్సిలర్ రిహానా సమావేశంలో మాట్లాడుతూ అక్బా నగర్ మరియు తమ ప్రాంత కౌన్సిల్ పరిధిలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వెంటనే రోడ్లు నిర్మించాలని తెలిపారు. 19వ వార్డు కౌన్సిలర్ మాబూచాన్ కూడా తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 1వ వార్డు పరిధిలో విద్యుత్తు సమస్యలను పరిష్కరించాలని కౌన్సిలర్ పోలయ్య పేర్కొన్నారు. కమిషనర్ రాముడు మాట్లాడుతూ వెంటనే ప్రజలకు ఇబ్బందికరమైన సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఛైర్మన్ మేరీ, కౌన్సిలర్లు రాజోలి, నిఖిల్‌రెడ్డి, కుప్పూరు సుదర్శన్‌రెడ్డి, సుగంధి, నగర పంచాయతీ సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు.

## అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాట నిలిపిన సీఎం

బి.కొత్తకోట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:




రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని ద్వారా 4వ విడత రుణ మాఫీ వైఎస్ఆర్ ఆసరా అందించిన ఘనత ఆయనకే దక్కిందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కొనియాడారు. గురువారం బి.కొత్తకోట నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన వైఎస్ఆర్ ఆసరా రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ నాడు పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి నేడు ప్రజల హృదయాలలో నిలిచిపోయారని కొనియాడారు. ప్రతిపక్ష నాయకులు వెనకబడిన తంబళ్లపల్లె అభివృద్ధి శరవేగంగా జరుగుతుంటే ఓర్వలేక అవాకులు, చవాకులు పేలుతున్నారని వారికి రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి కోసం స్థానికంగా స్థిర నివాసం ఏర్పరచుకొని ఆరు మండలాల్లోని ప్రజల సమస్యలకు అహర్నిశలు కష్టపడుతున్నానని నా కష్టాన్ని చూసి మరో మారు అక్క చెల్లెమ్మలు నన్ను ఆదరించి తంబళ్లపల్లె అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం బి.కొత్తకోట మండలంలోని అక్కచెల్లెమ్మలకు వైఎస్ఆర్ ఆసరా చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఏవో రమాదేవి, ఆరు మండలాల వైకాపా అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని సభను విజయవంతం చేశారు.

## సైన్స్‌తో జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

విద్యార్థులు సైన్స్‌తో జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 12వ తేదీన జిల్లా స్థాయిలో రాయచోటి డైట్ కాలేజీలో నిర్వహించిన సైన్స్ ఫేర్‌లో 10వ తరగతి విద్యార్థులు తరుణ్‌కుమార్, బయో టాయిలెట్ ద్వారా ప్రకృతి స్నేహితమైన పద్ధతి, మానవుల యొక్క మలమూత్రం వలన కలిగే కాలుష్యాన్ని నివారించే విధానాన్ని గురించి ప్రాజెక్ట తయారు చేసి మంచి ప్రతిభను కనబరిచినందుకు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. ఈ విద్యార్థి ఎంపిక సందర్భంగా గురువారం విద్యార్థి తరుణ్‌కు మెమెంటో, ప్రశంశా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా సైన్స్ ఫేర్‌లో పాల్గొని పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గైడ్ బయాలజీ ఉపాధ్యాయులు విజయ్, వైస్ ప్రిన్సిపల్ నాగరాజు, కుమార్, సుధాకర్, నిత్యపూజయ్య, విజయకుమారి, శ్రీకళ, సుజాతమ్మ, అమృత్‌బేగం, శ్రీనివాసులు, ప్రసాద్, భారతి, అరుణకుమారి, రాజేశ్వరి, ఉమా, రసూల్, సుధీర్, పీడీ సోమశేఖర్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై ఎన్‌సీసీ విద్యార్థులకు అవగాహన

**– ప్రిన్సిపల్ అఫ్రోజ్ బేగం**




రామాపురం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణ కాపాడుకోవాలని ఎన్‌సీసీ విద్యార్థులకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్‌కేఎండీ అఫ్రోజ్ బేగం అవగాహన కల్పించారు. మండలంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం ఎన్‌సీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెట్లు పెంచడం వల్ల పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మొక్కలు నాటడం వలన మానవుని మనుగడకు ఎంతో ఉపయోగమన్నారు. ఈ చెట్ల వలన గాలి, నీడ, వర్షం రావడం వలన పంట పొలాలు పచ్చగా ఉంటాయన్నారు.కార్యక్రమంలో ఎన్‌సీసీ కోఆర్డినేటర్ చిన్న రెడ్డప్ప, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి

గాలివీడు, ఫిబ్రవరి 15(ప్రభాతవార్త):



త్వరలో పరీక్షలురాయనున్న పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఏఎస్‌డబ్ల్యు సురేష్‌బాబు పేర్కొన్నారు.గురువారం ఆయన మండల కేంద్రంలోని బీసీ బాలుర, బాలికల వసతి గృహాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నదని ప్రతి ఒక్కరూ చదువు పైన ధ్యాస ఉంచి ఒక పద్ధతి ప్రకారం ప్రణాళికాబద్ధంగా చదవాలని పదో తరగతిలో మంచి మార్కులు సాదించి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పదో తరగతిలో విద్యార్థులందరూ పాస్ కావడానికి కృషి చేయాలని వార్డన్లకు సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో కచ్చితంగా ట్యూషన్లను ఏర్పాటు చేయాలని వార్డన్లు పర్యవేక్షించాలని కోరారు. అనంతరం వసతిగృహాలలో అందిస్తున్న వివిధ సౌకర్యాల గురి ంచి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్ ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

**– టీడీపీ రాష్ట్ర నాయకులు కన్నా లక్ష్మీ నారాయణ**

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

జగన్ పాలనకు చరమ గీతం పాడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెదేపా రాష్ట్ర నాయకులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం నగరంలోని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో అత్యంత ధనవంతుడు కావాలన్న లక్ష్యంతో జగన్ పాలన చేశాడన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు పక్కా ప్రణాళిక చేసుకొని బయటికి వచ్చి ప్రజలకు మాయమాటలు చెప్పి ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలను మరిచాడని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ రామచంద్రయ్య మాట్లాడుతూ రాజధాని గురించి వైవీ సుబ్బారెడ్డి మాట్లాడడం హేయనీయమన్నారు. సుబ్బారెడ్డికి రాజధాని ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అన్నారు. ప్రపంచంలోనే అత్యంత అవినీతి పరుడు జగన్ అన్నారు. ఒక పక్క అభివృద్ధి అంటూనే కార్పొరేషన్లను ఏర్పాటు చేసి కూర్చునే దానికి కనీసం కుర్చీలు లేవన్నారు. మనుషులు చనిపోతే పూడ్చడానికి స్థలాలు లేకుండా కబ్జాలు చేస్తున్నారన్నారు. గ్రేటర్ రాయలసీమలో బలిజలకు ఒక్క సీటు కేటాయించలేదన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, హరిప్రసాద్, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి



కడప క్రైం ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

కడప నగరంలోని టుటౌన్ పీఎస్ పరిధిలోని మోచంపేటలో గురువారం ఉదయం సైకిల్‌పై వెళ్తున్న షేక్ మహ్మద్ మౌజం(10)ను మట్టి లోడును తీసుకొని వెళ్తున్న ట్రాక్టరు వేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రభుత్వం సర్వజన ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కడప టుటౌన్ ఎస్సై సంజీవరాయుడు తెలిపిన వివరాల మేరకు కడప టుటౌన్ పరిధిలోని చిలకలబావికి చెందిన జబీవుల్లా, హసన్‌బేగంల కుమారుడు షేక్ మహ్మద్ మౌజం ఇంటి నుంచి సైకిల్‌పై బయటకు వచ్చాడు. అదే సమయంలో రోడ్డుపై యానాదికాలనీకి చెందిన నాగయ్య మట్టితో నిండిన ట్రాక్టరును నడుపుకుంటూ వచ్చి ఆటోను తప్పించబోయి సైకిల్‌పై వెళ్తున్న బాలుడిని ఢీకొన్నాడు. దీంతో బాలుడు తీవ్రగాయాలపాలై కొన ఊపిరితో ఉండడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎంపీడీవో సచివాలయాల ఆకస్మిక తనిఖీ

చిట్వేలి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నాగవరం, కేఎస్ అగ్రహారం సచివాలయాలను గురువారం ఎంపీడీవో పీవీ రంగారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. రికార్డులన్నింటినీ సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. సిబ్బందికి పలు రకాల సూచనలు, సలహాలు ఇచ్చారు.





వార్త విలేకరులు కావలెను

వార్త దినపత్రిక నందు పనిచేయుటకు క్రింద తెలిపిన మండలాల వారిగా అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

కడప జిల్లా

కడప కలెక్టరేట్, వల్లూరు, ఒంటిమిట్ట, అట్లూరు, కాశినయన.

అన్నమయ్య జిల్లా

పుల్లంపేట, నందలూరు, సుండుపల్లి, గుర్రంకొండ, వాయల్పాడు, నిమ్మనపల్లి, పెనగలూరు.

సంప్రదించవలసిన చిరునామా:
వార్తా ప్రాంతీయ కార్యాలయం, రాజీవ్‌పార్కు దగ్గర, హౌసింగ్‌బోర్డు కాలని, కడప. సెల్: 9848787289, 8919566086.
ఇంటర్వ్యూ తేది: 19-02-2024 (సోమవారం)


# జిల్లాకు సాఫ్ట్‌వేర్ కంపెనీ వచ్చేలా చర్యలు

**– పులివెందులలో త్వరలో సాఫ్ట్‌వేర్ కార్యకలాపాలు – మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి**

పులివెందుల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ః

రాష్ట్రంలో జిల్లాకు ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీ, అలాగే పులివెందులలో ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీ ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటామని పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని వైఎస్ఆర్ ఆడిటోరియంలో గురువారం వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటివేషనర్ చిరంజీవి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం చేయాల్సిన పని గురించి వివరించారు. ప్రభుత్వం ఈ ఐదేళ్లలో ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాల గురించి వివరించాలని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి వైకాపాకు మరోసారి పట్టం కట్టేలా చూడాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ద్వారా అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కానీ ఇంకా ప్రజలు ఉద్యోగ కల్పన కోరుకుంటున్నారని, అందుకే ఎంపీ, సీఎంల దృష్టికి తీసుకువెళ్లామని, జిల్లాకు ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీ వచ్చేలా చేస్తామని, మళ్లీ పులివెందులలో కూడా ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీ ఏర్పాటు అయ్యేలా చూస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగాలు కల్పించే ఉద్దేశంతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

**– సిద్ధం సభను విజయవంతం చేయాలి ః**



వైకాపా పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉందని, రాష్ట్రం నలుదిక్కుల నుండి బహిరంగ సభలు ఏర్పాటు చేసి ప్రజల సాక్షిగా ఎన్నికలకు సిద్ధం అంటూ సీఎం ఎన్నికల రణభేరి మోగించనున్న నేపథ్యంలో మూడో సిద్ధంను ఈనెల 18వ తేదీన అనంతపురం జిల్లాలోని రాప్తాడులో జరిగే బహిరంగ సభకు పులివెందుల నియోజకవర్గం నుండి భారీ ఎత్తున ప్రజల హాజరయ్యేలా బాధ్యత తీసుకుని ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ హాఫీజ్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కోడిరమణ, పార్నపల్లె కిషోర్, లక్ష్మిభార్గవి, విజయ్‌కుమార్‌నాయుడు, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబరు చంద్రమౌళి, బూత్ కన్వీనర్లు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.